ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 23 జనవరి, 2025 | పేజీలు : 06

## ఎమ్మెల్యేచే టిఎస్‌టిడబ్ల్యుటియు డైరీ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/గూడూరు:** టిఎస్‌టిడబ్ల్యుటియు 2025 నూతన సంవత్సర డైరీని, క్యాలండర్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా గిరిజన ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను ఎమ్మెల్యే దృష్టికితీసుకువెళ్ళడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌టిడబ్ల్యుటియు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శంకర్‌నాయక్, జె.శంకర్‌నాయక్, పి.సమ్మయ్య, దారం స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఇంకెనాళ్ళు నిరీక్షణ

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్ళక తప్పదు. అలాంటి తరుణంలో పోలీస్ అధికారులను కలవాలంటే గుడిలో దేవున్ని ప్రార్థించేందుకు వెళ్ళే భక్తులు ఎలాగైతే గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తారో అదే విధంగా పోలీస్ స్టేషన్ కు వెళ్లాలంటే ప్రజలకు అదే పరిస్థితి తలెత్తుతుంది. కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, ఐకెపి, రైతు వేదిక, మండల వనరుల కేంద్రం, టాకీస్ ఏరియా, పాఠశాల, పశువుల ఆసుపత్రి వంటి కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉన్న కమలాపూర్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళాలంటే మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం సబ్ స్టేషన్, ఎస్‌సి కాలనీ నుంచి వంగపల్లి, మర్రిపల్లి, మర్రిపల్లిగూడెం, నేరెళ్ళ, శ్రీరాములపల్లి, అంబాల, గూడూరు, శనిగరం, గోపాల్ పూల్ పలు గ్రామాల నుంచి వచ్చే ప్రజలు పోలీస్ స్టేషన్ కు వెళ్ళాలంటే బస్టాండ్ నుంచి వెళ్ళాల్సిందే తప్ప కార్యాలయాలకు కూతవేటు దూరంలో నుంచి పోవాల్సిన పరిస్థితి లేకపోయింది.

**మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దారి చూపండి..**

ఇప్పటికైనా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ప్రత్యేక చొరవ తీసుకోని కమలాపూర్ గ్రామపంచాయతీ నుంచి అంబేద్కర్ విగ్రహం వద్దకు రోడ్డు నిర్మించి ప్రజల రాకపోకలకు సౌకర్యాన్ని కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## హన్మకొండలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణానికి

# స్థల పరిశీలన



**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హన్మకొండ జిల్లాలో ప్రతిపాదిత వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణానికి నేడు స్థల పరిశీలన జరిగింది. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆధ్వర్యంలో బుధవారం ఈ పరిశీలన జరిగింది. ఈ హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే అనుమతిని మంజూరు చేసింది. హన్మకొండ 57వ డివిజన్‌లోని ఐటిడీఏ కార్యాలయ ఆవరణలో ఈ స్థలాన్ని అధికారులతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ, హాస్టల్ నిర్మాణానికి స్థల అనుకూలత, ఇతర అంశాల పరిశీలనకు సర్వే నిర్వహించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. హాస్టల్ నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక అవసరాలను గుర్తించి, వాటి అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాలు చేసుకునే పేద మహిళలకు ఆర్థికంగా లబ్ది చేదోడుగా ఉండడమే కాకుండా భద్రత ఉంటుందన్నారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వారికి మెరుగైన మౌలిక వసతులను అందించడంలో ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమకళ , డీఈ ప్రశాంత్ , ఆర్డీఓ రమేష్ రాథోడ్, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ.వి. శ్రీనివాస్ రావు, హన్మకొండ తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 25న చలో మానుకోట జయప్రదం చేయండి



సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:**ఈనెల 25న మానుకోటలో జరిగే సిపిఐ శతజయంతి ఉత్సవాల బహిరంగసభను విజయవంతంచేయాలని సిపిఐ మండల కార్యదర్శి తండా సందీప్ పిలుపునిచ్చారు. మండలంలోని విఎస్ లక్ష్మీపురంలో సిపిఐ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సిపిఐ శతజయంతి ఉత్సవాలు సందర్భంగా మానుకోటలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 100సంవత్సరాల సిపిఐ ప్రజాపోరాటలాలు భూమికోసం, భుక్తికోసం, పేద ప్రజల విముక్తికోసంఅనేక ఉద్యమాలు నిర్వహించి దేశ స్వాతంత్ర్యం మొదలుకుని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, దేశ చరిత్రలో చెరగని అధ్యాయమన్నారు. బడుగు బలహీనవర్గాకోసం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడే ఏకైక పార్టీ సిపిఐ అని ఈనెల 25న మానుకోటకు భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొమ్ము నారాయణ, పరకాల పెద్ద వెంకన్న, రిక్కల వెంకన్న, పుణ్యపుర్తి నర్సయ్య, ఉప్పల మల్లయ్య, చిన్నూరు వెంకన్న,ఎల్క పెద్ద సుభద్ర, గుండెబోయిన వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ మరోసారి మోసం

ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్‌రావు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజలను మరోసారి మోసం చేస్తోందని, ప్రజాపాలన సభలు అంతా బోగస్ అని ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్‌రావు విమర్శించారు. బుధవారం మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13నెలలు గడిచిన రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని జరగలేదని,నాటి సిఎం కెసిఆర్ పార్టీలకు అతీతంగా పథకాలను సంబ్బండ వర్గాలకు అందించిన గొప్ప నాయకుడని అన్నారు. కాంగ్రెస్ పాలకులు పార్టీ ఆధారంగా పథకాలను రూపకల్లపన చేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి లాంటి మూర్ఖపు ముఖ్యమంత్రిని ప్రజలు వదిలించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని రవీందర్‌రావు అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న నీచపు ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీ ములుగు జిల్లా అధ్యక్షురాలిగా కొయ్యడ లక్ష్మి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ ములుగు జిల్లా అధ్యక్షురాలుగా కొయ్యడ లక్ష్మిని ఎన్నుకున్నట్లు రాష్ట్ర నాయకులు ఇల్లందుల సుధాకర్ తెలిపారు. అనంతరం కొయ్యడ లక్ష్మి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలందరికి జిల్లాలో నా వంతు సహాయం ఉంటుందని ఎలాంటి ఆపదలు వచ్చిన ఇబ్బందులు జరిగిన ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల జయ, పారునందుల విజయ, పారునందుల ప్రవళిక, అన్నంపల్లి వసంత, గడ్డం సుకన్య, లాడ ప్రేమలక్ష్మి, మాదరి రాజక్క, పైమా సుల్తానా, పారునందుల లత, కొడారి విజయపాల్గొన్నారు.

## క్యాట్ ఫలితాలలో నర్సంపేట శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



3లో

# నడికుడలో సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం ప్రారంభించిన కలెక్టర్ ప్రావిణ్య

**ప్రజాపక్షం/నడికుడ :** హనుమకొండ జిల్లా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడికులలో సివి రామన్ సైన్స్ లాబ్, సావిత్రిబాయి పూలే గ్రంథాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఐఏఎస్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో పెంచిన కిచెన్ గార్డెను పరిశీలించారు. నడికుడ తహసిల్దార్ నాగరాజు సైన్స్ మెటీరియల్, గ్రంథాలయ పుస్తకాలు స్టేషనరీ, కిచెన్ గార్డెన్ గింజలను (మొత్తం రూపాయలు 15000), సైన్స్



లాబ్లో శాస్త్రవేత్తల ఫ్లెక్సీలు(4500 రూపాయలు) సంపత్ రెడ్డి, గండ్ర రాంరెడ్డి జ్ఞాపకార్థం మార్క సత్యనారాయణ రివాల్వింగ్ చైర్, ్ధర్ (8200రూపాయలు) భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు దొంతుల శ్రీనివాసు 2500 రూపాయల విలువగల సైన్స్ కిట్ మెటీరియల్ అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.హనుమంతరావు ఎంఈఓ నడికూడ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం సైన్స్ ప్రయోగాలు చేయాలని, గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని, 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**ప్రజాపక్షం/దంతాలపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగ ప్రవేశపేటిన 4పథకాలు ఇందిరమ్మ ఇంళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,లాంటి పథకాలను జనవరి 26 నుంచి ప్రారంభం అవుతాయని నరసింహులపేట ,దంతాలపల్లి పిఏసిఏస్ చెర్మన్ సంపేట రాము తెలిపారు.ప్రభుత్వం ప్రవేసేపెటే వివిధ పథకాలను ఎప్పటినప్పుడు ప్రవేశపేడుతుందని అర్హులైన వారు అందొళ్లన చెందవద్దని అయన తెలిపారు.బుధవారం మండలంలోని కుమ్మరికుంట్లచదంతాలపల్లి, నిదానపురం అయ గ్రామసభలు జరుగుతండడంతో అయ గ్రామంలో పాల్గోని అయన మాట్లడారు. పజలు ప్రతిపక్షల మటాలు నమ్మవద్దన్నారు. గత 10 సంవత్సరాలు పాలించి ఎవకటైన రెషన్ కార్డు అందించిదా అని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేది కాంగ్రెస్, పార్టీ మాత్రమే నాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిస్ చెర్మెన్ సంపేట రాము,తోర్రూర్ మర్కెట్ కమిటి వైస్ చెర్మెన్ గుగులోతు భట్టునాయక్,ఏంపిడివో వివేక్రమ్,డిటి శ్రీలత, ఏంపివో అప్షర్ పాష,తండ చిన్న రాములు,కార్యదర్శి సుజన,మద్దుల మదుకర్, కోమ్మినేని సతిస్,నెమ్మతి యకయ్య,ఎరుకోండ యకయ్య, కారుపోతుల అనిల్, గందసిరి లక్ష్మయ్య, రమేష్,తదితరులు పాల్గోన్నారు.

# రసాబాసగా గ్రామసభ

### ఇందిరమ్మ కమిటీ సభ్యులకే ఇండ్లు కెటాయించారని గ్రామస్తుల ఆందోళన

**ప్రజాపక్షం / వేలేరు :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమపథకాల గురించి గు రువారం వేలేరు మండలంలోని శాలపల్లి, కమ్మరిపేట, మల్లికుదుర్ల, వేలేరు గ్రామాలలో అమలు చేయనున్న రై తుభరోస,ఇందిరమ్మ ఆత్మీయభరోస,ఆత్మీయ భరోస, కొత్తరేషన్కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు లబ్దిదారుల ఎంపికకోసం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించగా వివిధగ్రామాలలో లబ్దిదారులు తమకు ఇండ్లు రాలేదని ఆందోళన చెందగా వేలేరు మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ రసాభాసటగా మారింది గ్రామంలో అర్హులైన లబ్దిదారులకు సంక్షేమపథకాలు తమకు అనుకూలంగా రాలేదని గ్రామస్తులు ఆందోళనలకు దిగారు అన్నిరకాలుగా అర్హులైన వారికే కాకుండా ఆర్దికంగా,సామాజికం గా ఉండి కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తలకు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులకే కెటాయించారని గ్రామసభలో రచ్చరచ్చగా చేశారు.

**ఇందిరమ్మ కమిటీ సభ్యులకే ఇందిరమ్మ ఇండ్లా..**

బిఆర్ఎస్ పార్టీ మండల ఇన్చార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు చెందాలనే ఉద్దేశంతోనే వివిధరకాల పథకాలను ప్రారంభించగా వేలేరు మండలకేంద్రంలో దీనికి బిన్నంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ మండలఇంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు అన్నారు.ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాప్రజలకోసం సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో పథకాలు ప్రారంబించగా కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,ఇందిరమ్మ కమిటీ సభ్యులకే కెటాయించారా అని ఎద్దేవా చేశారు ఇకనైనా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమపథకాలు అందేలా చూడాలని కోరారు లేనియెడల రాబోయే రోజులలో ప్రజలే తగిన బుద్దిచెబుతారని హెచ్చరించారు.కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మల్లయ్య,ఎంపిడిఓ లక్ష్మీ ప్రసన్న,ఎంఆర్ఓ కోమి, ఎంపిఓ విమల,ఎసై ఎ సురేష్,కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు కత్తి సంపత్,మాజీసర్పంచ్ విజయపురి మల్లికార్జున్, మాజీకుడాడైరెక్టర్ బిల్ల యాదగిరి,మాజిఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్, గ్రామకార్యదర్షి రవి వివిధగ్రామపంచాయితీల కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు,ఇందిరమ్మకమిటీసభ్యులు వివిధగ్రామాలప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చోరికి పాల్పడిన దొంగ అరెస్ట్ సుబేదారి పోలీసులు



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** తాళం వేసి వున్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడిన దొంగను సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన నిందితుడి నుండి సుమారు 50వేల రూపాయల విలువ గల ఐదు గ్రాముల బంగారు, 61 గ్రాముల వెండి ఆభరణాలు పోలీసులు స్వాధీ నం చేసుకున్నారు. ఈ అరెస్ట్కు సంబందించి సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి వివరాలు వెల్లడిస్తూ సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్, కరక్కాయల గూడెం చెందిన సన్నిధి ఆంజనేయులు అలియాస్ అంజి (30), రోజువారీ కూలిగా పనిచేస్తూ వచ్చే ఆదాయంతో జల్సాలు చేసేవాడు. తన జల్సాలకు తన అదాయం సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందు లో భాగంగా నిందితుడు సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతంలో తాళం చేసి వున్న ఇంటిలో ఐదు గ్రాముల బంగారు, 61గ్రాముల వెండి ఆభరణాలు, 60వేల రూపాయల నగదును చోరి చేసాడు. నిందితుడు గతంలోను పలుమార్లు చోరీలకు పాల్పడటంతో పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. బుధవారం మరోమారు చోరీ చేసేందుకు హంటర్ రోడ్డులోని సి.ఎస్.ఆర్ గార్డెన్స్ పరిసర ప్రాంతాల్లో అనుమానస్పదంగా తిరుగుతూండగా పోలీసులు అనుమానంగా అదుపులో తీసుకొని విచారించగా నిందితుడు పాల్పడి న నేరాన్నిపోలీసులఎదుటఅంగీకరించాడని తెలిపారు.

## అర్హులైన వారు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి




**ప్రజాపక్షం/ నర్సంపేట :** అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లకు అప్లికేషన్ చేసుకోవాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలు నిరంతర ప్రక్రియ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని 22వ డివిజన్ కౌన్సిలర్ నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు, బుధవారం నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో ఏర్పాటుచేసిన వార్డు సభ కార్యక్రమంలో రెవెన్యూ మున్సిపాలిటీ అధికారులతో కలిసి కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వస్తాయని లిస్టులో పేరు లేకపోయినప్పటికీ కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని లబ్ధిదారులు ఎవరు నిరాశ చెందొద్దని అన్నారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10సంవత్సరాలలో ఒక ఇల్లు గాని రేషన్ కార్డు గాని ఇవ్వలేదని ప్రజలు దరఖాస్తులు చేసుకుని విసిగి వేసారి పోయారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే ఎన్నికల హామీల మేరకు పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో, డిప్యూటీ తాసిల్దార్ ఏ రాజేశ్వరరావు, మున్సిపాలిటీ జూనియర్ అసిస్టెంట్ జూలూరు కావ్య, వి గణేష్, జె స్రవంతి, కే తరుణ్,నాగరాజు,మైసిదేవేందర్

# గ్రామసభలోనే సమస్యలు పరిష్కారం..!

**ప్రజాపక్షం/దంతాలపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అరు గ్యారెంటి పథకాలకు శ్రీకారం చూట్టింది.ఇప్పటికే కోన్నింటిని అమలు చేస్తూండగా ...కిలకమైన మరో నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవం రోజు నుంచి అమలు చేయాలని నిర్ణాయించింది.అనేక ఏండ్ల నుంచి గూడు కోసం ఎదురుచూస్తున్న నిరుపేదల ఆశలు ఫలింపజేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టబోతుంది.ఇప్పాటికే ఇప్పటికే ప్రజాపాలనలో దరఖస్తులు తీసుకున్న అధికారులు వాటి పరీశిలన చేపట్టారు.క్షేత్రస్ధాయిలో పరిశిలన చేపట్టి ఆర్హులైన లబ్ధిదారులను గుర్తించారు.జాబితా కూడా రూపోందించారు.వీటిని తాజాగా నిర్వహించనున్న గ్రామసభల్లో ప్రజల నపుంచి లబ్ధిదారులకు ఈ నెల 26 న ఇండ్ల మంజురుపత్రాలను అందించడంతో పాటు ఇంటి నిర్మాణాలు ప్రారంబించేలా చర్యలు చేపట్టనున్నారు.మరో కీలక పథకమైన రైతుభరోసా,కోసం అన్నదాతలు ఆతృతిగా ఎదురుచూస్తూన్నారు.ఈ పథకంలో భాగంగా గత ప్రభుత్వం నిదులు దూర్వినియోగం చేసిందని ...సాగుకు పనికి రాని భూములకు కూడా సాయం అందించిందనే కారణంగా ఈ పథకం ఏడాది నుంచి నిలిచిపోయింది.గత ఖరీఫ్ సిజన్లో రైతులకు పెట్టుబడి సాయం అందించలేదు తాజాగా ప్రభుత్వం సాగుకు యోగ్యంగా లేని భూములను గూర్తించి జాబితా నుంచి వాటిని తోలగించనుంది.ఈ భూముల వివరాలను సైతం గ్రామసభల్లో ఉంచి ఆమోదం తీసుకోనున్నారు.అనంతరం సాగు భూమి కలిగిన రైతులందరికి రైతు భరోసా కింద ఎడాదికి రూ 12 వేల చోప్పున రెండు విడతల్లో పేట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణాయించింది.ఇప్పటికే ఈ పథకానికి సంబందించిన లబ్ధిధారులకు జాబితా గ్రామీణాబివృద్ధిశాఖ అధికారులకు చేరింది.ఈ జాబితాను గ్రామసభల్లో పెట్టి ఆమోదం తీసుకోనున్నారు.

## 2న బిసి రాజకీయ యుద్ధభేరి జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** బిసిలు ఉద్యమించకపోతే భవిష్యత్తులేదని బిసి రాజకీయ చైతన్య యాత్ర చేపట్టిన బత్తుల సిద్దేశ్వర పటేల్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరుకు సైకిల్యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా సిద్దేశ్వర పటేల్ మాట్లాడుతూ.. బహుజన రాజ్య స్థాపన చేసిన సర్దార్ సర్వాయి పాపన్న పుట్టిన ఖిలాషాపూర్ నుండి సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. వచ్చేనెల 2న హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే బిసి రాజకీయ యుద్ధభేరి సభతో యాత్ర ముగుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు శాతం ఉన్న అగ్రవర్ణాలు, అందులో ఒక శాతం మాత్రమే ఉన్న అగ్రవర్ణపేదలకు 10శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే బిసిలు నష్టపోతున్నారని అన్నారు. గ్రామ పంచాయితీల నుండి పార్లమెంటు వరకు రాజకీయాల్లో బిసిలకు న్యాయమైన వాటా దక్కేవరకు ఉద్యమం అపేది లేదన్నారు. 2న జరిగే బిసి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని కోరారు.

## దరఖాస్తు చేసుకోని వారికి మరో అవకాశం కల్పిస్తున్నాం

### హన్మకొండ జడ్పి సిఇఒ విద్యాలత



**ప్రజాపక్షం/హసన్పర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోని వారికి మరో అవకాశం కల్పిస్తామని హన్మకొండ జడ్పీ సీఈఓ విద్యాలత అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ జవహర్ కాలనీలో కమ్యూనిటీ హాలులో స్థానిక కాంగ్రెస్ అధ్యక్షుడు కొంక హరిబాబు ఆధ్వర్యంలో వార్డు సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జడ్పీ సీఈఓ విద్యాలత మాట్లాడుతూ.. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారికి ప్రభుత్వం మరొక అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో కొత్త దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దరఖాస్తు చేసుకోవాలన్నారు. డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిపక్షాలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని వారి మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు దూలం సదానందంగౌడ్, భూక్య విజయ్నాయక్, శనిగరపు అనిత, అన్నా విజయ, డివిజన్ కాంగ్రెస్ నాయకులు చింత రమేశ్గౌడ్, చింతిరెడ్డి రవీందర్రెడ్డి, రుద్రోజు మణింద్రనాథ్, లావుడ్య రవినాయక్, బూర్ల శ్రీను, డోలి సాగర్, ఇమ్మడి సుందర్, మోరె అనిల్, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**ప్రజాపక్షం/గీసుకొండ:** మండలంలోని మచ్చాపూర్, కోనాయిమాకుల, గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామాలకు చెందిన గుండెబోయిన ఐలయ్య, బెంబిరి రవి, వరికెల గోపాల్, గణిపాక కిషోర్లు ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందారు. బుధవారం వారి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, సొసైటీ ఛైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, బోడకుంట్ల ప్రకాశ్, కొల్పుల కట్టయ్య, ముంత రాజయ్య, సుంకరి శివ, అంకతి నాగేశ్వర్రావు, గుర్రం రఘు, యుగంధర్, సిరిసె శ్రీకాంత్, రమేశ్, రాజేశ్వర్రావు, కోటి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల ఎంపికలో అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు

## ఎమ్మెల్యే డా.మురళీనాయక్



**ప్రజాపక్షం/గూడూరు:** అర్హుల ఎంపికలో అవకతవకలకు పాల్పడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని, అధికారులు అర్హులైవారిని గుర్తించి సిస్టంలో అప్‌లోడ్ చేయాలని, కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సూచించారు. బుధవారం మండలంలోని గాజులగట్టు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎవరైనా రాజకీయ నేపధ్యం ఉండి పేరు పొందిన వ్యక్తులు అయితే చాలు వారిపేరునే ప్రతిపాదిస్తూ వారికి సంక్షేమ పథకాలు అందించాయని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివి సహించేందిలేదని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలని ఆయన అన్నారు. ఈ గ్రామ సభల్లో ఎవరైతే ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు లేనివారు ఉన్నారో మళ్ళీ దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్నసంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లుకానీ రేషన్‌కార్డుల జారీ కానీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కానీ ప్రతి పథకం నిరంతరప్రక్రియలో భాగంగానే కొనసాగుతాయని గత రాష్ట్రప్రభుత్వం ఏదో కొన్నిచ్చితూతూ మంత్రంగాచేసి అసలైన లబ్దిదారులను మరిచిందన్నారు. అధికారులు ఎవరైతేఅర్హులు ఉన్నారోవారి నుంచి పొందిన దరఖాస్తులను జాగ్రత్తగా సిస్టంలో అప్‌లోడ్ చేయాలని, అర్హత లేకుండా అర్హులుగా ప్రకటిస్తే వారిపై కఠినచర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజులగట్టు శివారు కోయగూడెంలో సబ్‌సెంటర్ కాంపౌండ్ వాల్ సిడిఎఫ్ నిధులు రూ.5లక్షల వ్యయంతో శంకుస్థాపన చేశారు.అలాగే వెంగంపేటలో గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణానికి ఎన్ఆర్‌జెఏసి నిధుల క్రింద రూ.20లక్షల వ్యయంతో శంకుస్థాపనచేశారు. ఎర్రగుంట తండాలో సిసిరోడ్‌కు, గూడూరు తహసీల్దారు కార్యాలయంలో 34మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి , షాదిముబారక్ చెక్కులను పంపిణీచేశారు.ఈకార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, నాయకులు మాదవపెద్ది ప్రదీప్‌రెడ్డి, చిట్టి వెంకన్న, వాంకుడోత్ కొమ్మాలు నాయక్, బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, వల్లపు నాగరాజు, యాకయ్య, కుంచపు సాంబయ్య,ఓర్పు సూరయ్య, శివరాత్రి శ్రీను, వీరస్వామి,యాదవరెడ్డి, రాజబాబు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒక నిమిషం వేచి చూడు పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మొతె వరుణ్, స్థాపించిన మీనం యూట్యూబ్ ఛానల్‌లో ఈ నెల 24న రాబోతున్న ఒక నిమిషం వేచి చూడు పాటను టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి బుధవారం నెక్కొండలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, ఇలా ప్రజలకు మంచి సందేశాత్మకమైన పాటలు, వీడియోల, ద్వారా చైతన్యం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నేతలు చల్లా శ్రీపాల్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, సాయి కృష్ణ, చెన్నకేశవులు, ఏకాంతం, రాజు, విక్కీ, తదితరులు పాల్గొన్నారు.

## నిలదీతల మధ్య సాగిన రెండవ గ్రామసభలు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో రెండవ రోజు బుధవారం నిలదీతల నడుమ ప్రజాపాలన గ్రామసభలు కొనసాగాయి. మండలంలోని ములుకనూరు, చంటయ్యపల్లి, ధర్మారం, గట్లనర్సింగాపూర్, కొత్తపల్లి, మాణిక్యాపూర్, రంగయ్యపల్లి గ్రామాలలో సభలు నిర్వహించారు. పథకాలకు అర్హతలేని వారి పేర్లను ప్రస్తావించారని, తమ పేర్లు జాబితాలో కనిపించడంలేదని పలువురు ఆందోళన వ్యక్తంచేసారు. ప్రజాపాలన, సామాజిక ఇంటింటి కుటుంబ సర్వే, మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం పేర్లను గ్రామసభకు పంపించినట్లు అధికారులు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఉపాధిహామీ జాబ్‌కార్డులతో 2023 24 ఏడాది 20రోజుల పని చేసిన వారి జాబితా చదివి వినిపించారు.ఎస్ఐ సాయిబాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. కార్యక్రమాలలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తహసీల్ధార్ ప్రవీణ్ కుమార్, ఎంపిడిఒ వీరేశం, పంచాయితీ కార్యదర్శులు జంగం పూర్ణచందర్, అనంతరెడ్డి, పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ

## ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి అందుతాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం హసన్ పర్తి మండల పరిధిలోని బైరాన్ పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు,అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్నా కానీ, పథకాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు అడిగిన తన టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను తనకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగలి వెంకట్రారాం నరసింహ రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మంద రాజు, మాజీ ఉప సర్పంచ్ కల్లెబోయిన సురేందర్ ముదిరాజ్, బైరాన్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కల్లెబోయినకుమారస్వామి, మండల మహిళా అధ్యక్షురాలు జొరిక పూలమ్మ, కుమారస్వామి, రామకృష్ణ, యూత్ నాయకులు జట్టి యుగెందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల నూతన సంవత్సరపు క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర తెలంగాణ రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర ఆవిష్కరణచేశారు. ఈసందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ రజకులను ఎస్సి జాబితాలో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం శాఖ పరమైన అన్ని చర్యలు చేపట్టాలని, రజక ఫెడరేషన్ కు వెంటనే పాలకమండలి ఏర్పాటు చేసి జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించాలి, రజక వృత్తిదారులకు ఉన్న అన్ని ప్రభుత్వ జీవోలను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల ద్వారా పూర్తిగా అమలయ్యేలా చూడాలి, రజకుల సాంఘిక భద్రత చట్టాన్ని రూపొందించి అమలు జరపాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజక వృత్తిదారుడికి రూ.4 వేల నగదు పింఛను మంజూరు చేయాలన్నారు. దోబీ ఘాట్ల పరిరక్షణ మౌలిక వసతుల కల్పన నూతన కేటాయింపులు, ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాల్గొన్న ఆరెల్లి ప్రభాకర్, మామిడాల నర్సయ్య, కొల్లూరు లక్ష్మి నారాయణ, గడ్డమీద బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలు పెద్ద మాయ

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



**ప్రజాపక్షం / నల్లబెల్లి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు పథకాలను అమలు చేసేందుకు ప్రజాపాలన గ్రామ సభలు పెద్ద మాయ అని నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు . బుధవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి స్వగృహంలో బిఆర్ఎస్ నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించే గ్రామ సభకు వందలాది పోలీసు బలగాలతో హాజరు కావడం సరైంది కాదన్నారు. ప్రశాంత వాతావరణం ఉన్న నల్లబెల్లి మండలాన్ని ఘర్షనలకు తెర లేపేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలు నేరవేర్చేందుకు పోలీసుల సహకారం అవసరమా అని ప్రశ్నించారు. హామిలు అమలు చేయలేక ప్రజల వద్దకు వచ్చేందుకు మోకం లేకనే అధికార పార్టీ ఎంఎల్‌ఏలు పోలీసుల మధ్య గ్రామ సభలకు వస్తున్నారన్నారు . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా ప్రజాపాలన గ్రామ సభలు ప్రజల నిరసన మధ్య కొనసాగుతున్నాయని చెప్పారు. నల్లబెల్లి మండలంలో కొనసాగుతున్న గ్రామ సభలు మూడుచెక్కలపల్లి ,లెంకాలపల్లి , రుద్రగూడెం ,బుచ్చిరెడ్డిపల్లి,నల్లబెల్లి గ్రామాలలో ప్రజలు గ్రామ సభలలో రైతు రుణమాఫిపై ప్రజలు మండిపడుతు ఇచ్చిన హామినే నేరవేరుస్తాలేరని అలాంటిది ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని అడ్డుకుంటున్నారన్నారు . ఎంఎల్ఏ దొంతి మాదవరెడ్డి వైకరీతో నియోజక వర్గ అభివృద్ధి వెనక్కి పోతుందన్నారు . ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ ,మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తపెల్లి కోటిలింగాచారి ,ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ ,ఇంగ్లీ శివాజీ ,బట్టు సాంబయ్య ,మాజీ సర్పంచు నానబోయిన రాజారాం ,పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు .

## క్యాట్ ఫలితాలలో నర్సంపేట శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ నర్సంపేట :** జాతీయస్థాయిలో నిర్వహించిన క్యాట్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) లో నర్సంపేట శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ రావు తెలిపారు. తమ పాఠశాల నుండి గత డిసెంబర్ 8వ తారీకు నిర్వహించిన క్యాట్ పరీక్షలో 34 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో క్యాష్ ప్రైస్ పొందిన విద్యార్థులను రిషి, విహాస్ చంద్ర, సమీక్ష, బుష్రా తెహసిన్ , ప్రవస్తి లకు మెరిట్ సర్టిఫికేట్, మెడల్, క్యాష్ ప్రైస్ అవార్డులను అందించారు. అందుకు సహకరించిన తల్లిదండ్రులని సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో సాంకేతికత అనుగుణంగా విద్యా విధానాలు, పోటీ పరీక్షలు, విద్యార్థిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎంతగానో దోహద పడతాయని తెలియజేశారు. పాఠశాల చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్ శ్రీవిద్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు నరేందర్‌రెడ్డిని కలిసిన విజయ్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని ముత్యాల విజయ్ బృందం బుధవారం హైదరాబాద్‌లో కలిసి శాలువాతో సన్మానించారు. కాగా వరంగల్ ఎయిర్ పోర్టు అభివృద్ధికి నిత్యం వేం నరేందర్‌రెడ్డిని కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు వరంగల్‌కు ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేశారన్నారు. ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్‌ను హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్న వేం నరేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## రామభక్తుల శోభాయాత్ర

**ప్రజాపక్షం/ కమలాపూర్:** రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ నుంచి ఉపాధీ కోసం కమలాపూర్ మండలానికి వచ్చి జీవనం కొనసాగిస్తున్న రామ భక్తులు అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్టాపన జరిగి సంవత్సర కాలం గడిచినందున భక్తులు సబ్ స్టేషన్ నుంచి రామనామ స్మరణతో ప్రధాన వీధుల గుండాజై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ స్థానిక రామాలయంలోని రామున్ని దర్శనం చేసుకున్నారు. వారు మా ట్లాడుతూ... శ్రీరామచంద్రుని కొలిచినా, తలచినా భక్తులకు దేవుడు అండగా ఉంటాడని వారి కుటుంబాన్ని చ ల్లగా చూస్తారని అన్నారు

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, యువకులు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రజాపాలన, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై 20కుటుంబాలు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు రంగన్న, మిట్టకంటి నరేష్, హేమంత్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

మెదక్ ఆర్డీవో రమాదేవి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ పట్టణంలో బుధవారం 2వ రోజు ప్రజాపాలన, వార్డు సభలు నిర్వహించారు. 9వ వార్డులో జరిగిన వార్డు సభలో మెదక్ ఆర్డీవో రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలతో లబ్ది జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ మేడి కళ్యాణి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మేడి మధుసూదన్ రావు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని కూచారం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సమయంలో ఏ విధంగా చదవాలి అనే అంశాలపై బుధవారం అసోసియేట్ ప్రొఫసర్ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ, పరీక్ష సమయంలో ఎలా సంసిద్ధం కావాలి, మంచి మార్కులు ఏ విధంగా సాధించాలి అనే విషయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవిత, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యావపురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహ రాబాద్ మండలంలోని గౌతోజిగూడ గ్రామానికి చెందిన మహేం దర్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స చేయించుకున్నారు. చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.18500లు మంజూరైన చెక్కును బుధవారం లబ్ధిదారునికి తాజా మాజీ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు పంచమి రేణుకుమార్ లు అందజేశారు.

## 25 నుంచి సిపిఎం రాష్ట్ర మహాసభలు

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ పిలుపునిచ్చారు. బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలు సభలు సంగారెడ్డి జిల్లా లో జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలలో రాష్ట్రం లో ప్రజలు, కార్మికులు, అసంఘటితరంగం, ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సభకు జిల్లా నేతలు నుండి కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై మహాసభల ను జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్, ప్రభాకర్, చింటూ, సలీం పాల్గొన్నారు.

# పథకాల అమలు, అభివృద్ధి నిరంతర ప్రక్రియ

డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అయితే చదువు రాని నేతల మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో ఆయన మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా తదితర పథకాలు అర్హులకు చేర్చనున్నట్లు పేర్కొన్నారు. అలాగే పథకాల జాబితాలో పేర్లు లేని పేదలు తమ పేర్లు నమోదు చేయించుకోవచ్చని, ఇందులో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా పథకాలను వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కమిషనర్ నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభ వద్ద గ్రామస్తుల నిరసనలు



చరవాణి ద్వారా కాంట్రాక్టర్ కు ఫోన్

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలంలోని నస్కల్ రోడ్డు నిర్మాణం గత రెండు సంవత్సరాల నుండి రోడ్డుపై కంకర పోసి వదిలేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గ్రామంలో గ్రామ సభ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిరసనకారులను సందయించి గ్రామ సభ నిర్వహించిన సంఘటన మెదక్ జిల్లా నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో జరిగింది. ఈ మేరకు ప్రజా పరిపాలన గ్రామ సభలలో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభ వద్ద గ్రామస్తులు నిరసన కార్యక్రమం చేపట్టి రోడ్డు పనులు వెంటనే మొదలుపెట్టాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, గ్రామ కార్యదర్శి మమత, నరసింహులు, ఏఈఓ శ్రీలత గ్రామస్తులు దుబాసి సంజీవ్, పాగాల ఎల్లం యాదవ్, దొంతరమైన దుర్గయ్య, దేశెట్టి లింగం, బక్కన్నగారి నరేష్ గౌడ్, అజయ్ గౌడ్, మహమ్మద్ అభిబ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలి : కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/నర్సాపూర్:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం రెండవ రోజు నర్సాపూర్ మున్సిపాలిటీ ప్రజాపాలన వార్డు సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథాకలకు జనవరి 26న ప్రారంభించుకోవడం శుభపరిణామంగా పేర్కొన్నారు. వ్యవసాయ యోగ్యం గల భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలని ప్రభుత్వ దృఢ నిశ్చయంతో ఉందని తెలిపారు. ఎవరు అధైర్య పడవలసిన పనిలేదని భరోసా కల్పించారు. గ్రామసభల్లో అర్హులైన వారి నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ద్వారా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామసభలు నిర్వహణ ద్వారా అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామసభలకు ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఆహ్వానించాలని సూచించారు. గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రతి ఒక్కరికీ తెలియాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, సంబంధిత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలో రైతుల ఆందోళన

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని రంగాయపల్లి, కూచారం గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలలో రైతులు గ్రామస్తులు రైతు భరోసా పథకం కింద అర్హులను ఎంపిక చేయలేదని ఆందోళన చేపట్టారు. రంగాయపల్లి గ్రామంలో సభ నిర్వహిస్తుండగా తాజా మాజీ సర్పంచ్ కర్రే నాగభూషణం ముదిరాజ్ అధికారులు ఎంపిక చేసిన రైతు భసా జాబితా పత్రం పై అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామంలో అసలైన నిరుపేదలను గుర్తి ంచి రైతు భరోసా ఎంపిక చేయాలని పేర్కొన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టడంతో పోలీసులు వారిని అడ్డుకొని సభ నుంచి తరలించారు. అనంతరం గ్రామ సభ యధావిధిగా సాగింది. ఈ కార్యక్రమ ంలో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, అధికారులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డు నిరంతర ప్రకియ

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్లు ,రేషన్‌కార్డు నిరంతర ప్రక్రియ అని అర్హులందరికి సంక్షేమ పథకాలు లబ్ది చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలని జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లాలోని అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యం గా గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం చౌటకూరు మండలం బద్రిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు కలెక్టర్ వల్లూరు క్రాంతి, మునిపల్లి మండలంలోని బుదేరా గ్రామంలో అదనపు కలెక్టర్‌చంద్రశేఖర్ లు వేరు వేరుగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభలలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు మాట్లాడారు. ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా ,ఇందిరమ్మ, ఇల్లు, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ది పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చేందుక కృషి చేస్తామన్నారు. గ్రామ సభల తరువాత కూడా తహసీల్దార్ ,మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాలలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## అసత్య వార్తలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే చర్యలు



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ ఆసుపత్రులపై అసత్య వార్తలు ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా ఆస్పత్రి మొత్తం అన్ని వార్డులు పరిశీలించి సిబ్బంది, హాజరు పట్టికలు, స్టాక్ రిజిస్టర్లు, రోగులు చికిత్స పొందే వార్డులు పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందులు లేక రోగుల అవస్థలు అని కొందరు అవాస్తవ వార్తలు వ్యాప్తి చేయడం వీటిపై స్పందించి ఆసుపత్రిని ఆకస్మిక పరిశీలన చేయగా ఇది కేవలం అసత్య కథనం అని వాస్తవాలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. డాక్టర్ల మనోధైర్యం దెబ్బతిని విధంగా అసత్య ప్రచారాలు చేస్తే ఇకపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ పావని సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి తోడ్పడాలి

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి :** సాంకేతిక గ్రామాల అభివృద్ధికి తోడ్పాడాలని, భవిష్యత్తు అంతా ఎఐ టెక్నాలజీది అని,, ఐఐటి హైదరాబాద్‌లో జరిగిన ఐఐటి వీల్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. దినదిన అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ,గ్రామీణ ప్రాంత పేద ప్రజల బతుకులలో వెలుగులు తేవడానికి ఉపయోగపడాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. కంది శివారులోని ఐఐటి హైదరాబాద్ క్యాంపస్ లో ఐఐటి హైదరాబాద్ డిస్ బిఎస్ మూర్తి అధ్యక్షతన జరిగిన విల్స్ గ్లోబల్ పౌండేషన్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐఐటి హైదరాబాద్ ను ప్రాంతీయ అభివృద్ధి ,సాంకేతిక పురోగతికి చేసిన సృజనాత్మక సహాయానికి కలెక్టర్ వల్లూరి క్రాంతి ప్రశంసలు తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజల అవసరాలను తీర్చడం చాలా అవసరన్నారు. ఐఐటి పూర్వ విద్యార్థులు ఆవిష్కర్తలు ,ఆలోచనా నాయకులు గ్లోబల్ నెట్ వర్క్ ను ఒక చోట కలిపి సాంకేతికత, సహకారం ద్వారా ప్రస్తుత ప్రపంచ సమస్యలను పరిష్కించడంలో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమం 2025 జనవరి 1719 మధ్య ముంబైలో నిర్వహించబడింది. ఇందులో 250 కి పైగా స్టార్టఫ్‌ఉ 23ఐఐటి ప్రాతినిధులు, 2వేల పాలొనేవారు, వేయ్యి పెట్టుబడిదారులు ,50 మంతి ప్రముఖ వక్తలు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై అవగాహన

- జిల్లా అదనపు కలెక్టర్ మాధురి ,చంద్రశేఖర్

**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి :** జిల్లాలోని ప్రతి పౌరుడు తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగిం చుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి పిలుపు నిచ్చారు. బుధవారం వీరు మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులపై అవగాహన, ఓటరు చైతన్య ప్రచారం చేట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ పద్మజ, రాణి, ఏఓ పరమేష్, ఎన్నికల విభాగమ సూపరింటెండెంట్ అంటోని టీఎస్ ఎస్ కాళాకారులు సంబందిత అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ప్రజాపాలన

**ప్రజాపక్షం/సదాశివపేట:** రెండవ రోజు ప్రజాపాలనకార్యక్రమంలో టిజిఐఐసి టీజీఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. సదాశివపేట పట్టణంలో 18వ వార్డు ప్రజా పాలన కార్యక్రమం టీజీ ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రకటించిన పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం కోసం ప్రభుత్వ పాలన,గ్రామ సభలు, నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్‌పాలన అంటే ప్రజా పాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, కౌన్సిలర్ నాగరాజ్‌గౌడ్, పాల్గొన్నారు.

# రసాబాసగా మారిన జాఫర్‌గూడెం గ్రామసభ

అధికారులు సర్దిచెప్పడంతో శాంతించిన గ్రామస్థులు




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు ఈనెల 26 నుండి ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో లబ్దిదారుల ఎంపికలో మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే సరిచేసేందుకు ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ఫైనల్ చేయాలని ఆదేశించడంతో బుధవారం మండలంలోని జాఫర్‌గూడెం గ్రామంలో అధికారులు గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు ఒక్కసారిగా గ్రామసభను బహిష్కరిస్తున్నామని ఆందోళన చేయడంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామస్థులు ప్రజాపాలన దరఖాస్తులను సుమారు 280 అధికారులకు సమర్పించగా అందులో 60 దరఖాస్తులు మాత్రం అధికారులు తప్పిదం వల్ల తిరస్కరణకు గురయ్యాయని వారు ఆవేధన వ్యక్తం చేశారు. దీంతో పంచాయితి కార్యదర్శి, ఎంపీడీవో జిల్లా కలెక్టర్‌కు నివేదించినా సమస్య పరిష్కారం కాలేదని అధికారులపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళనకు గురైన గ్రామస్థులను ఎస్ఐ నరేష్ యాదవ్, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాస్ కల్పించుకుని తిరస్కరణకు గురైన 60 కుటుంబాలకు న్యాయం చేసే విధంగా ప్రత్యేకంగా కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించి పరిష్కరిస్తామని గ్రామస్థులకు హామీ ఇవ్వడంతో వారు ఆందోళనను విరమించారు.

## లారీ డ్రైవర్లకు, ఓనర్లకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/జనగామటౌన్:** జాతీయ రోడ్డు మాసోత్సవాలలో భాగంగా జిల్లాలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లకు, ఓనర్లకు రవాణాశాఖ సౌజన్యంతో రోడ్డు భద్రత అవగాహన సదస్సును బుధవారం నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి జీవీ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలను గురించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 24వ వార్డుకు చెందిన గుండేటి అన్నపూర్ణ అను బాధితురాలికి రూ.2.25లక్షల ఎల్‌వోసీ (సిఎంఆర్‌ఎఫ్) చెక్కును, తరిగొప్పుల గ్రామానికి చెందిన కలకుంట్ల సంధ్యారాణి అను బాధితురాలికి రూ.16,500ల విలువగల చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాయ మల్లేష్, డీసీసీ అధికార ప్రతినిధి వేముల మల్లేష్, కౌన్సిలర్ ముస్త్యాల చందర్, మండల మాజీ అధ్యక్షుడు కొన్నె మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్దయ్యగౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను ప్రజలకు అందించడమే లక్ష్యం

**గండ్ర సత్యనారాయణ రావు**

ప్రజాపక్షం/రేగొండ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వ క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేసేందుకు ప్రజల సమక్షంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలు కూడా ఈ నెలాఖరి వరకు మీకు అందే విధంగా చూస్తామన్నారు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి:ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వినియోగం పట్ల కుటుంబాలు చిన్నాభిన్నం అయి సమాజాన్ని నాశనం చేస్తాయని, కావున యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సే నో టు డ్రగ్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి, నార్కోటిక్ డీఎస్పీ సైదులు, పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డిలు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. యువత దేశానికి మూలస్తంభం అని కావున డ్రగ్స్‌కు నో చెప్పండి, జీవితానికి అవును చెప్పండి అనే నినాదాన్ని అనుసరిస్తూ యువతకు స్పూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు, పాలకుర్తి, కొడకండ్ల మార్కెట్ కమిటి చైర్మన్‌లు తిరుపతిరెడ్డి, మంజుల భాస్కర్, అండాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు రాజేష్, మహేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## భూ కొనుగోలు దారులపై బెదిరింపులు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకుడు తాము కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేయడేమ గాకుండా మిగతా మాకున్న భూమిని చదును చేసుకుంటుండగా మాపై లేనిపోని ఆరోపణలు చేస్తూ మా పనులకు అడ్డుపడడమే గాకుండా మమ్మల్ని రాజకీయ అండదండలు చూసుకుని ప్రతిరోజు బెదిరింపులకు పాల్పడుతూ, వేధింపులకు గురిచేస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని అధికారులు స్పందించి అతనిపై తగు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలంటూ భూ కొనుగోలు దారైన గోసికొండ సూర్యకళ అనే వృద్దురాలు కోరుతున్నారు. తమ భూమి కబ్జా చేసిన విషయం కోర్టులో కేసు నడుస్తూ ఉన్నందున తాము ఆ భూమి జోలికి వెళ్లకుండామిగతామాకున్న భూమిలో కొంత బాగాన్ని చదును చేసుకుంటుండగా మాపై గ్రామస్థులకు లేనిపోని మాటలు చెప్పి తనకున్న రాజకీయ పలుకుబడి ఉపయోగించి స్థానికత పేరుతో కొంతమంది గ్రామస్థులను ఏకం చేసి తమ పనులు జరుగకుండా అడ్డుపడడమే గాకుండా




కేసు వాపసు తీసుకోండదని, లేదంటే మీరు నన్ను కాదని పనులు ఎలాచేస్తారో చూస్తాఅంటూ రోజు ఫోన్ చేసి బెదిరింపులకు గురిచేస్తూ హింసిస్తున్నాడని ఆమె ఆవేధన వ్యక్తంచేశారు.అతని చర్యలతో తమ కుటుంబం అంతా తీవ్ర మనస్థాపానికి గురవుతున్నామని ఆమె కన్నీళ్లు పె ట్టుకున్నారు. అతనిపై జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. తమపై నిత్యం బెదిరింపులకు గురిచేస్తూ వేధింపులకు పాల్పడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకునిపైజిల్లా అధికారులుస్పందించి తగు చర్యలుతీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## నిజమైన అర్హులకే అభివృద్ధి, సంక్షేమ పథకాలు

ప్రజా పాలన గ్రామ సభల్లో ఎమ్మెల్యే జీఎస్సార్



**ప్రజాపక్షం/టేకుమట్ల :** అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిజమైన అర్హులందరికీ అందించడం కొరకే ఈ గ్రామ సభలను సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని మండలంలోని అంకుషాపూర్ గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామ సభలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయానికి యోగ్యం కానీ భూములకు రైతు భరోసా వర్తించదని, సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి శైలజ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో పనస అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణి, ఆర్ఐ సంతోష్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కటంగూరి రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, వైనాల రవీందర్, కత్తి సంపత్, దొంతుల శ్రీనివాస్, వంగ నరేష్, కొలుగూరి అనిల్, కోరే చందు, పండుగ శ్రీను పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకరి రమ్య రాజబాబు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభావతి స్వర్గీయ శ్రీపాదరావు స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేతలకు బుధవారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఆయన కీపింగ్, బ్యాటింగ్ చేసి క్రీడా కారుల్లో ఉత్సాహం నింపారు. ఆయన మాట్లాడుతూ, యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి కన్నవారికి పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని శ్రీనుబాబు సూచించారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**ప్రజాపక్షం/కొండాపూర్:** ప్రజాపాలనతో ప్రజలకు సంక్షేమం చేరువయిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రవే శపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా గ్రామ సభలు దోహదపడతాయని తెలంగాణ ఇండ స్ట్రీయల్ డెవలప్‌మెంట్ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గంగారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడం కొరకు ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎవరైనా కొత్త రేషన్‌కార్డు, రైతు భరో సా ,ఇందిర మ్మ, ఆత్మీయభరోసా, ఇందిరమ్మ, ఇళ్ల దరఖాస్తు చేసు కోకుండా ఉంటే ఇప్పుడు ఈ గ్రామ సబలో దరఖాస్తు చేసు కోవా లని సూచి ంచారు. ఎంపిడిఒ శ్రీనివాస్, తహసీల్దార్, అనిత, డిప్యూ టీ తహసీ ల్దార్, ప్రతీప్, ఆత్మకమిటీ చైర్మన్ ప్రభు మార్కెట్ చైర్మన్ కుమార్, పిఎస్ఎస్ చైర్మన్లు, అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి** సంక్రాంతి పండుగ తరువాత రైతుభరోసా అన్నారు. ఇప్పుడు ఉగాది తరువాతన అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ, ఇళ్లు, రైతుభరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్దిదారులను ఎంపిక పారదర్శ కంగా ఉండాలన్నారు. ఎకరపులోపు భూమి ఉన్న వారిని కూడా వ్యవసాయ కూలీలుగా గుర్తించాలని, వ్యవసాయ కూలీలకు ఇచ్చే రూ. 12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ల ముందు అందరికి పరమన్నామన్నారు. ఇప్పుడు అందరికి పంగనామాలు పెడుతున్నారన్నారు. వ్యవసాయ కూలీలందరికి ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా,ఇవ్వాలి పేదలందరికి రేషన్ కార్డులు ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజి సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

## గ్రామ సభలలో వైద్య శిబిరం

**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి, పూసూరు, దూగులాపురం గ్రామాలలో గ్రామసభ నిర్వహణ ప్రదేశంలో వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. దూల పురం గ్రామంలో వైద్య శిబిరంలో ములుగు డిసిఓ సర్దార్ సింగ్, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుకర్, ఎంపీఓ శ్రీకాంత్, డిటి,హెల్త్ సూపర్వైజర్‌కోటిరెడ్డి,సిబ్బంది,ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## వాడి వేడి గ్రామ సభలు

**ప్రజాపక్షం/వాజేడు:** రాష్ట్ర ప్రభుత్వం పటిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజలకు సంక్షేమ ఫలాలను అర్హులైన వారందరికీ ఈ పథకా సద్వినియోగించుకోవాలని వాజేడు మండలంలోని దూల పురం, గుమ్మడి దొడ్డి, అయ్యవారిపేట, పూసూరు గ్రామాలలో బుధవారం గ్రామసభలు అధికారులు నిర్వహించడంతో లబ్ధిదారులు ఎంపికలలో అవకతవకలు జరిగాయని అధికారులకు గ్రామస్తులకు మధ్య వాడి వేడిగా సాగింది. చింతూరు గ్రామసభలో గ్రామస్తులు మాకు సెంటు భూమి లేకున్నా మా పేరు ఈ లిస్టులో లేదని, భూమి ఉన్న వారి పేర్లు అర్హులుగా చూపెడుతుందని అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయ, ఎంపీఓ శ్రీకాంత్, ఏపీఎం, ఆర్ఐ కుమారస్వామి, సత్యాంద్ర లున్నారు.

## సౌమిత్ ను అభినందించిన ఉపాధ్యాయ బృందం

**ప్రజాపక్షం/చిట్యాల:** భూపాలపల్లిలో జరిగిన జిల్లాస్థాయి ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ లో చిట్యాల మండలం జూకల్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి జంబుల సౌమిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో మూడవ స్థానంలో నిలిశాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని జిల్లా పరీక్షల విభాగం సెక్రటరీ ఒంటేరు చంద్రశేఖర్ చేతుల మీదుగా మంగళవారం బహుమతి అందుకున్నారని సౌమిత్ కు శిక్షణ అందించిన ఆంగ్ల ఉపాధ్యాయురాలు మమత అని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం రాధిక రాణి, ఉమాదేవి, రంజిత్ కుమార్, సరూప, మహమ్మద్ రఫీ, రవీందర్, శ్రీనివాస్, యోగానంద చారి, ప్రసాద్ లు విద్యార్థి సౌమిత్ ను అభినందించారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/కొహెడ :** సిద్దిపేట జిల్లా కొహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలోని అంబేద్కర్ కాలనిలో హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో సీసీ రోడ్డు పనులను రూ.10లక్షలతో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కోహెడ మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, ఏఎంసీ చైర్మన్ నిర్మల జయరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్, గ్రామశాఖ అధ్యక్షులు బోయిని సంపత్, కార్యదర్శి రమేష్, పులి రాజు, ఏఈ సాయి, బందెల బాలకిషన్, పల్లి సత్యనారాయణ, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ ఇండ్ల పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** రాష్ట్రంలో ఇళ్ల లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ మోడల్ గృహ నిర్మాణ పను లను ప్రారంభిస్తున్నట్లు జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సహకార సంఘం చైర్మెన్ బొల్లిశెట్టి శివయ్యలు తెలిపారు. బుధవారం అయన హుస్నాబాద్ మండల పరిషత్ కార్యలయంలో ఇందిరమ్మ ఇళ్లు మోడల్ గృహ నమూన పనులను వారు ప్రారంభించారు. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత ్వం ఎక్కడ అధికారంలో ఉన్న పేదల కోసం ఇందిమ్మ ఇళ్లు మంజూరు చేయడం, పేదలకు అండగా ఉండటం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రజిత, హసన్, కౌన్సిలరు వల్లపురాజు,గడిపెశింగరి పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన

**ప్రజాపక్షం/శివ్వంపేట :** పిల్లుట్లలో బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ ఆధ్వర్యంలో శివ్వంపేట పోలీస్‌స్టేషన్ ముందు బీఆర్ఎస్ నాయ కులు నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, యాదాగౌడ్, లక్ష్మి నర్సయ్య, చింత స్వామి తదితరులు ఉన్నారు.

## గ్రామ సభల్లో ఆందోళనలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పలు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు ఆందోళనలు చేశారు. మండలంలోని పాంబండ గ్రామంలో అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు రాకుండా అనర్హుల పేర్లు అధికారులు ఎలా చేర్చారని గ్రామస్థులు అధికారులపై మండిపడ్డారు. గ్రామసభను కొద్దిసేపు బైకాట్ చేసి నిరసన తెలిపారు. తహశీల్దార్ కమలాద్రి, ఎస్సై మధుకర్‌రెడ్డిలు చేరుకొని గ్రామస్థుల ఆందోళనను సద్దుమనిగించారు. కొంతాన్‌పల్లి, తిమ్మాపూర్, దొంతి, బిజిలీపూర్ తదితర గ్రామాలలో గ్రామసభ నిర్వహించారు.

# గ్రామసభల్లో అధికారులను నిలదీత

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** అనర్హులను జాబితాలో చేర్చారని,వెంటనే అనర్హులను జాబితా నుండి తొలగించి అర్హులైన లబ్ధిదారులను చేర్చాలని గ్రామసభల్లో అధికారులను నిలదీసిన సంఘటన బుధవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి,పోన్నాల గ్రామాలలో జరిగింది. ప్రజాపాలన గ్రామసభ రెండోవరోజు సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి, పొన్నాల, బూరుగుపల్లి,కిష్టసాగర్ గ్రామాలలో నిర్వహించారు. గ్రామసభలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ పాల్గొని పథకాలు నిరంతర ప్రక్రియ అని,అనర్హుల లీస్టు ఇస్తే ఖచ్చితంగా తొలగిస్తామని తెలిపారు. మిట్టపల్లిలో అధికారులు పథకాలలో అర్హులైన జాబితాను తెలియపరుస్తుండగా గ్రామప్రజలు అధికారుల వైపు దూసుకెళ్లారు. దీంతో అధికారులు గ్రామసభను ముగించారు.




అధికారులు ఎంత చెప్పనా గ్రామప్రజలు వినకుండా నిరసన తెలుపడంతో అర్థాంతరంగా ముగిసింది. గ్రామసభల్లో అనేక మంది రేషన్‌కార్డుల కోసం బారులు తీరి అప్లికేషన్‌లు అందజేశారు. గ్రామసభల్లో తహసీల్దార్ సలీం,ఎంపిడిఒ మార్టిన్ లూథర్,ఎంపిఒ వేణుగోపాల్, వ్యవసాయ అధికారి శ్రీనాథ్,పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్,ఆత్మకమిటీ మాజీ డైరెక్టర్ కనకమల్లయ్య,ఎద్దు యాదగిరి,శ్రీనివాస్,కవిత తదితరులు పాల్గోన్నారు.

# బేటీ బచావో..బేటి పడావో పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ సిద్దిపేటప్రతినిధి :** జిల్లా మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ, మహిళ సాధికారత కేంద్రం బేటిబచారో..బేటి పడావో కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తయిన సిద్దిపేట సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బేటి బచావో..బేటి పడావో పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ జనవరి 22, 2025 నుండి మార్చి 8, 2025 వరకు మహిళ దినోత్సవం ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తారన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతిఆడపిల్ల పేరు మీదుగా మొక్కలు నాటించటం, గర్భస్త్రీ, శిశు లింగ నిర్ధారణ చట్టం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆడపిల్లలకు ఆటపోటీలు నిర్వహించటం, జెండర్ సమానత్వం గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాల



న్నారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం..ఆడపిల్లలను రక్షిస్తాం, ఆడపిల్లలను చదవనిద్దాం, ఆడపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సాహిద్దామని అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మహిళ శిశుసంక్షేమాభివృద్ధి అధికారి లక్ష్మి కాంత్‌రెడ్డి, సూపరింటెండెంట్ విజిత, జిల్లా మహిళ సాదికారత కేంద్రం మిషన్ కోఆర్డీనేటర్ వాసవి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని దీవేనలు అందరిపై ఉండాలి : హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** అయోధ్య శ్రీరాముని ప్రతిష్ట జరిగి ఏడాది పూర్తయినందిన సిద్దిపేట సుభాష్ నగర్ హనుమాన్ దేవాలయంలో కన్నుల పండువగా నిర్వహించిన సీతారామచంద్రస్వామి కల్యా ణంలో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ అయోధ్య శ్రీరాముని ప్రతిష్ట రోజున సిద్దిపేటలోకల్యాణం నిర్వహిం చటం సంతోషకరమన్నారు. అంగరంగవైభవంగా సీతారాముల కల్యాణం నిర్వహించటం అభినందనీ యమని నిర్వాహకులను అభినంధించారు. మాజీ మంత్రి హరీష్‌రావును కౌన్సిలర్ దీప్తినాగరాజులు ఘనంగా సన్మానించారు.

*** ఉత్సవాలకు ఆహ్వాన పత్రికను అందజేత**

సిద్దిపేట మండలం తోర్నాల పెద్దమ్మ ఉత్సవాలకు హాజరుకావాలనిహరీష్‌రావుకు ఆహ్వాన పత్రికను ఆలకమిటీ నిర్వాహకులు అందచేశారు. ఇర్కోడ్ హను మాన్ ఆలయం విగ్రహ ప్రతిష్ట, కొండ పాక మండలం దుద్దేడ శంభూ దేవాలయంలో జరిగే ఆలయ వార్షికో త్సవాలకు హాజరుకావాలని మాజీ మంత్రి హరీష్ రావుకుఆహ్వాన పత్రికలను నిర్వాహ కులు అందజేశారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

### - ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** అర్హులందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గజ్వేల్ మార్కెట్ కమీటి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం జగదేవ్‌పూర్‌లోని మునిగడప, అనంతసాగర్,కొత్తపేట, రాంచంద్రపూర్ గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొని ప్రసంగించారు. పది సంవత్సరాలు ఒక రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు తాము అమలు చేసే సంక్షేమ పథకాలపై దుస్పచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ నేల 26 ఆరు నుండి అర్హులకు




రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లను మంజూరి పత్రాలను అందజేస్తామని చెప్పారు. ఇప్పటికైన ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలుకు ప్రతి పక్షాలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణమోహన్, ఎంపిడిఒ యాదగిరి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుకున్న పనులు చేయలేకపోయా...మన్నించండి..

పట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్మెన్ వేడుకోలు...

**ప్రజాపక్షం/రామాయంపేట:** మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన తాను కరోనా, ఇతర కారణాల వల్ల పట్టణ ప్రజలకు అనుకున్న పనులు చేయలేకపోవడం తనను మన్నించాలని రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితెందర్‌గౌడ్ వేడుకున్నారు. బుధవారం మున్సిపల్ పాలకవర్గం కాలపరిమితి ఈనెల 26తో ముగుస్తున్న సందర్భంగా అధికారులు పాలకవర్గానికి సన్మాన వీడ్కొలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, బిజెపి ఎంపి రఘునందన్‌రావులు ఈప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. కౌన్సిలర్ గజవాడ నాగరాజు, బొర్ర అనిల్, కో



అప్షన్ సభ్యులు ఎస్‌కే హైమద్, నాయకులు కొండల్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ పాలకవర్గానికి వీడ్కోలు...**రామాయంపేట మున్సిపల్ పాలకవర్గానికి కమిషనర్ దేవేందర్ బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సభ్యులను సత్కరించారు. ఈకార్యక్రమంలో చైర్మెన్ జితెందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వాణిని వినిపిస్తా

### * బిజెపి ఎంఎల్‌సి అభ్యర్థి కొమురయ్య



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** రాష్ట్ర శాసన మండలిలో ఉ పాధ్యాయుల వాణిని వినిపిస్తానని కరీంనగర్, నిజామాబాద్,అదిలాబాద్,మెదక్ జిల్లాల బిజెపి ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి మల్క కొమురయ్య స్పష్టం చేశారు. బుధవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారని, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బ్రహ్మ రథం పట్టారన్నారు. బిజెపి సిద్దిపేల జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలైన బిజె పి గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి,ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థులకు మద్దతు పలికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలించాలని కోరారు. తపస్ సంఘం బిజెపి అభ్యర్థులకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో తపస్ జిల్లా అధ్యక్షుడు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి,తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి,గేనెమార్కడేయులు, నర్సారెడ్డి, లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

## వైభవంగా శాంతాప్ప మహరాజ్ ఉత్సవాలు

**ప్రజాపక్షం/రేగోడ్‌:** మండలం లోని అర్ ఇటిక్యాలలో శాంతాప్ప మహరాజ్ ఆరాధన ఉత్సవాలు ప్రవచ నాలు ఇచ్చారు దుద్యాల మహరాజ్ ఆరాధన ఉత్సవాలు వైభవంగా జరిగాయి. రెండు రోజులు జరిగిన ఉత్సవాలు ప్రముఖులు పాల్గొని దర్శించుకున్నారు. బుధవారం జరిగిన ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జైపాల్ రెడ్డి పాల్గొనిరు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భజన మండలి సభ్యులు గ్రామస్తులు భక్తులు భారీగా సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ పేర్కొన్నారు. బుధవారం క్షేత్రస్థాయి గ్రామ సభల పరిశీలనలో భాగంగా మండల పరిధిలోని ఎల్లపూర్ ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, 162 గ్రామ పంచాయతీలు, ప్రజాపాలన గ్రామసభ, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 26 నుంచి ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్దిదారుల ఎంపికకు 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, క్షేత్రస్థాయి విచారణ తదుపరి లబ్ది దారుల ఎంపికకు 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రజలను స్వయంగా జాబితాపై అభ్యంతరాలున్నాయని అడిగి తెలుసుకున్నారు. గ్రామసభ ప్రారంభానికి ముందు ప్రభుత్వ సందేశాన్ని ఎంపిడిఒ చదివి వినిపించారు. ఈ గ్రామ సభలోఎంపిడిఓ విష్ణువర్ధన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

యుఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా నార్లపుర్ వాషి

## యుఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా వేల్పుల జగన్ నియామకం

### రాష్ట్ర అధ్యక్షుడి చేతుల మీదుగా నియామక పత్రం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** భారత ఐక్య విద్యార్థి పెడరేషన్ యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుని తాడికొండ రవి సమక్షంలో విద్యార్థి నాయకుడు జగన్ సంఘంలో చేరగా మెదక్ జిల్లా యుఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా నియామకం చేశారని అట్టి నియామక పత్రాన్ని అందజేశారని జగన్ అన్నారు. యూఎస్ఎఫ్ఐ చేసిన పోరాటాలకు ఈ మధ్యకాలంలో హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి మంత్రికి వినతి పత్రాలు అందజేశారని ఆయన తెలియజేశారు. మెదక్ జిల్లాలో యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, విద్యార్థుల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదాలతో ముందుకు కదులుతామని, జిల్లా అధ్యక్షుడిగా నియమించిన యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీకి మెదక్ జిల్లా తరపున అభినందనలు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు.